# Prathibha Awards For the Academic Year 2016-17

తేది:25.10.2017

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇచ్చే ప్రతిభా అవార్డుల్లో భాగంగా 2016–17 సంవత్సరానికి గాను ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు విజయవాడలో అక్టోబర్ 15వ తేదీన జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి చేతుల మీదుగా అందుకున్నారు. 2016–17 సంవత్సరానికి గాను ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు 35 మంది ప్రతిభా అవార్డులను అందుకున్నారు. వీరిలో 17 మంది విద్యార్థులు, 18 మంది విద్యార్థినీలున్నారు. అక్టోబర్ 15న విజయవాడలో జరిగిన ప్రతిభా అవార్డుల కార్యక్రమానికి ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి 35 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 21 మంది హాజరై ప్రశంశా పత్రాలు, మెడల్‌లను అందుకున్నారు. ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు ప్రశంసా పత్రాలు, మెడల్‌లతో పాటు రూ.20వేల నగదు, ఒక ట్యాబ్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ విద్యార్థులతో పాటు వర్శిటీ సహాయ ఆచార్యులు డా.విజయవర్ధిని, సహాయకులుగా అటెండర్ బాలులు పాల్గొన్నారు.

అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ కార్యక్రమ ప్రాంగణానికి చేరుకుని విద్యార్థినీ విద్యార్థులను అభినందించి ప్రశంసించారు. అదేవిధంగా అవార్డులు పొందిన విద్యార్థినీ విద్యార్థులను వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచలయ్యలతో పాటు బోధన, బోధనతర సిబ్బంది అభినందించారు.

